

# రెండు చక్రాలు

వాకాటి పాండురంగరావు

చదవులు చదివించాలనుకున్నారు నాన్న. అయినా బావా, అక్కయ్యా కలిసి నచ్చచెప్పారు ఆయన కట్నం వద్దన్నారు నాన్న ఎంతో ఘనంగా చేశాడు పెళ్ళి .. పెళ్ళిళ్లో ఒక.

"పనయిపోయిందమ్మా! వెళ్తా—" అంది పని మనిషి.

వర్తమానంలోకి, సీత జడ చివరికి వచ్చింది రాధమ్మ.

"అమ్మయ్య! అయింది బాబూ దీని జడ—" అని లేచింది రాధమ్మ. సీత అంతా వాళ్ళ నాన్నే! ఆయనకూ అంతే తల ఆడిస్తే చాలు, మొహమంతా జాత్తే, కళ్ళని కప్పేస్తుంది. చిన్నప్పుడు నాలు గయిదేళ్ళదాకా ఈయనకు జడవేసి కాటుకపెట్టి ముగురులా అవి తొడిగేవారట అత్తయ్య ఎప్పుడయినా ఆ మాట తను చెబితే— "ఊఁ, తొడి గారు, తొడిగారు, అప్పుడు గాజుల్ని తొడిగారూ, ఇప్పుడు నిన్ను తొడిగారూ—" అంటూ రాయన అమ్మయ్యో, ఆయనా! మొత్తగా వడ్డిస్తారు అయితేనేం వల్లెత్తుమాట మాత్రం అనరు

రాధమ్మ జడవేసుకుని, మొహం కడుక్కుని, చీర మార్చుకుంది

గడియారం అయిదున్నర కొట్టడమూ, మూర్తిగారు ఇంట్లోకి అడుగు పెట్టడమూ ఒక్కసారే జరిగాయి "నాన్నా, నాన్నా!" అంటూ సైకిలుకు అడ్డం పడ్డారు పిల్ల లిద్దరూ.

"నన్నోసారి తిప్పవూ?" అని అడిగింది సీత

"నాన్నా! నేనోసారి తిరిగివస్తా, సైకిలివ్వు నాన్నా!" అన్నాడు దాని అన్నయ్య

ఈ కోలాహలమంతా విని బయటికి వచ్చింది రాధమ్మ "ఊరుకోండర్రా—" అంటూ, మూర్తి సైకిలుకు ఉన్న సంచి తీసుకుని లోపలికి నడిచింది

మూర్తి హాల్లోకి వచ్చి కూచోగానే కాఫీ కప్పుతో ప్రక్కన నిల్చుంది రాధమ్మ

"ఊఁ !!" అని కప్పందుకున్నాడు మూర్తి ఆయన కళ్ళల్లో ఆ తృప్తి అంతా తను కట్టుకున్న ఆకాశం—రంగు చీరకని ఆమెకు తెలుసు ఏమీ మాట్లాడలే దామె

"ఒరేయ్ మల్లీ!" అన్నాడు మూర్తి

వీధిలోంచి వచ్చాడు వాడు "మరయితే రిక్షా ఒక్కటి పిలవరా—" అని వాడితో అంటూ ఆమెవైపు చూశాడు మూర్తి 'చూశావా? రిక్షాకు ఈ కుర్రకుంక వెళ్తున్నాడు—' అనే భావం ఉంది ఆ చూపులో

"వాడికి రిక్షాలు బేరమాడ్డం వచ్చండీ"— అంది ఆవిడ

"రాకపోయినా, మువ్వు నేర్పుతున్నావా—"

"ఊఁ మరే?" అందామె కప్పుని లోపలికి తీసుకెడుతూ అసలు గొడవేమిటంటే—చిన్నచిన్న అవసరాలేవయినా వస్తే, ఆఫీసు—ప్యూన్ అంకయ్య వచ్చి, చేసి వెడుతుండే వాడు పనిచేస్తున్నప్పుడల్లా వాడికి కడుపునిండ భోజనంపెట్టి పంపేది రాధమ్మ ఎప్పుడయినా రిక్షాలు పిలుచుకు రావడం కూడా వాడి పనే

నాలుగుంగోజుల్ క్రింద వాడు చెల్లెలి పెళ్ళికు పదిరోజులు సెలవిగితే మొదట ఆఫీసరు ఇవ్వ నన్నాడు తర్వాత, వారం రోజులుమాత్రం మంజూరు చేయించాడు మూర్తి— ఆ మాట చెబితే రాధమ్మ నొచ్చుకుంది—"అయ్యో పాపం! చెల్లెలి

# రెండు చక్రాలు

19—వ పేజీ తరువాయి


పెళ్ళికదా, పెధవకు అడిగినంత సెలవూ ఇవ్వకూడదు టండీ మరీ ఆ మూడురోజులు తగ్గించడ మేమిటో—" అని

దాని ఫలితమే, ఇవ్వాళ మల్లిగాడు రిక్షాకోసం వెళ్ళగా తనకో విసురు!


ఆమె వంటిల్లు తాళంపెట్టి వచ్చేసరికి మూర్తి తయారయ్యాడు "ఇంతకూ, ఏ సినిమాకో?" అన్నాడు

"మీ ఇష్టం—" అంది రాధమ్మ: వీల్చివి ఉన్న సీతని దగ్గరకు లాక్కుంటూ

నవ్వాడు మూర్తి రాధమ్మ మనసుమీద అలనాడు పొగబండిలో 'సిగరెట్టాయన నవ్వే


మైథాన్ ఎసి భాక్రా డిసి 900 యమ్‌యమ్, 1200 యమ్‌యమ్, 1400 యమ్‌యమ్, 1500 యమ్‌యమ్



డీలక్స 400 యమ్ యమ్ టేబుల్ మోడల్

- తీసి తగిలించడానికి వీలైన గార్డ్
- కావలసినట్టు పెట్టుకోవడానికి వీలైన ఆసిలేటింగ్ హెడ్
- వుండవలసిన ఆకారంలో నమపాళంగా వుండే అల్యూమినియం బ్లేడ్లు
- మూడు తరగతుల స్పీడ్
- అనేక ఎనామిల్ రంగులలో

AEI

సీలింగ్ మరియు టేబుల్ పంకాలు

ప్రత్యేకమైన ఉపకరణాలతో ఎక్కువ శక్తితో, తక్కువ విద్యుచ్ఛక్తితో నడవ గలట్టు ప్రత్యేకంగా తయారు చేయబడి నవి ఎఈఐ సీలింగ్ మరియు టేబుల్ పంకాలు నిపుణులు విజ్ఞతతో తయారు చేసిన ఎఈఐ పంకాలు ఇండియాకో కెల్ల విశేషంగా విద్యుత్ పరికరాలను సరఫరా చేసే పెద్ద కంపెనీకి చెందిన అనుభవశాలుర పర్యవేక్షణలో వుండి గలవు

అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

[క్రాస్ హౌస్ 13, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్ కలకత్తా.]

బ్రాంచీలు: బొంబాయి న్యూఢిల్లీ మద్రాసు. బెంగుళూరు కోయంబత్తూరు నాగపూర్

AEI 47A TEL

మెరిపింది ఆమె పెదవులు వికసించగా— "ఏమిటో ఆ కల ?" అన్నాడు మూర్తి

"అబ్బే! ఏమీ లేదు కానీ, మనం 'జ్యోతి'కి వెడదామండీ—" అంది ఆమె

అక్కడికే వెళ్ళారు రిక్షామీద రాధమ్మకు తెలిసిన ఇంకో విషయం ఏమిటంటే, చాలా విషయాలలో ఆయన తన మాటే పాటిస్తారు కాని, తన

## రెండు చక్రాలు

చేత చెప్పించుకోకుండానే ఆ పని జరిగినట్టు చేయిస్తారు అందులో తనకెంత గర్వమనీ

ఆ మాట చెబితే, ఇందిర ముక్కుమీద వేలేసుకుంది అసలు ఇందిర ముక్కే అంత ! కేవలం వేలు వేసుకోడానికే నిర్మించబడ్డదా అన్నట్టు

పీఠంలా ఉంటుంది. ఇందిరంటే తనతో నాలుగేళ్ళు చదివిన పిల్ల ఇప్పుడది నాగపూరులో స్కూలు హెడ్—మిస్ట్రెసుట. పోయిన వేసంగి సెలవుల్లో ఇక్కడో వారం ఉండి వెళ్ళింది. ఆ వారంలోనూ తనమీద ఎంత సానుభూతి చూపించిందో— ! బానిసలనీ, స్వేచ్ఛనీ, సంకెళ్ళనీ— సెల్ఫ్‌మన్‌లా ఏవి టేవిటో మాట్లాడింది తన్నే


దేవిక


సౌందర్య రహస్యం...

'లక్స్ వల్ల నా చర్మ సౌందర్యం అతిమనోహరం'

అనుచున్నది ఈ సుందర తార

దేవిక ఇలా చెప్పుచున్నది: నా సౌందర్య సంరక్షణ రోజూ లక్స్‌తో ప్రారంభం. దాని శుద్ధమైన, సౌమ్యమగు, మరగ నాకు ప్రీతి నా చర్మ సౌందర్యానికి అనువైనది ! మరి మీ చర్మ సౌందర్యానికి కూడాను. మీ చర్మ సౌందర్య సంరక్షణ గురించి పరిపూర్ణమైన లక్స్ శ్రద్ధ వహించుగాక !






లక్స్ టాయిలెట్ సబ్బు సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు 4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

LTS 146-140 TL

ఈ జన్మలో ఏ మగవాడినీ వరించదలచుకోలేదుట. ఆ మాటే తర్వాత ఎపుడో ఆయనతో అంటే— "బహుశ ఆడదాన్నే వరిస్తుందేమో మీ ఫ్రెండు!" అన్నారు— పాపం ఇందిర! పెళ్ళి చేసుకున్నందు వల్ల జీవితమంతా బురదయి పోతుందని దాని ఘట్టి నమ్మకం కాని, తనకు తెలుసు—ఆ వెన్నెల, తనకు తెలుసు— ఆ నీడలు అవన్నీ ఎవరికి మాత్రం ఎలా చెప్పగలదు ?

—సినిమా మొదలయింది

మూర్తి కవతల పిల్లలు కూర్చున్నారు విడుదల అయి నెలరోజులు దాటిందేమో, ఆ సినిమాకంతగా జనం లేరు ఆమె కూచున్న సోఫామీద మూర్తి—చెయ్యి, ఎప్పుడో ఒక్కసారి అప్రయత్నంగా జారి భుజంమీద పడ్డది

ఆమె గుండె ఝల్లుమన్నది. వెంటనే సిగ్గుపడ్డది ఆమె

ఇద్దరి పిల్లల తల్లి తను—ఏమిటిది! చీకటిలోనే ఆయనవైపు చూసింది మూర్తి దృష్టి తెరమీదే ఉంది అతని చేతి చుట్టులోనే ఆమె ఉంది — 'ఈ శ్రీరామరక్షని నా కెప్పుడూ ఉంచు భగవాన్' అనుకుంది రాధమ్మ

రాత్రి ఇంటికి వస్తుంటే చెప్పాడు మూర్తి— "ఆ గుమాస్తా ఉద్యోగం ఇంకో వారంలో ఎవరి కయినా ఇచ్చేయమన్నాడు ఆఫీసరు—"

"ఓహో—" అంది రాధమ్మ

"ఆ ఒక్క ఉద్యోగానికే మొత్తం పదహారు మంది ఉన్నారు మరి—" అన్నాడు మూర్తి వివరిస్తున్న ధోరణిలో

"మన రాజ్యలక్ష్మమ్మ మనవడు బియ్యే పాస య్యాడండీ—భుజంగరావనీ—మొన్నోసారి మనింటికి వచ్చాడు కూడాను—"

మూర్తి ఏమీ మాట్లాడలేదు అంటే, తను చెబుతున్నది ఆయనకు అయిష్టం కాదన్నమాట "తల్లితండ్రీలేని కుర్రాడు కదా; వాడి కో నీడ దొరికితే, వాడినో ఇంటివాడిని చేసి కన్ను మూయాలని ఆమె కాంక్ష—"

రిక్షా ఇంటిని సమీపిస్తుంది

"కాని, ఇలాటి విషయాల్లో మన ఇష్టాయిష్టాల ప్రమేయంలేదు రాధా! ఆఫీసు సక్రమంగా నడవడానికి తెలివీ, నిజాయితీ ఉన్నవాళ్ళు కావాలి—" అన్నాడు మూర్తి

"నిజమే!" అంది రాధమ్మ ఇంకేమీ అనలేదు. అనవలసిన అవసరంలేదు

ఆమె ఎరుగును— అంతే పదిరోజుల తర్వాత చాల నెమ్మదిగా ఆయనే వచ్చి చెబుతారు "ఆ ప్రభాకరం ఏమో అనుకున్నాను ఘట్టివాడేస్మీ.. మా ఆఫీసరే మెచ్చుకున్నాడు రేపు రమ్మని ఆర్డరిచ్చాడు—" అని

ఇల్లు చేరేసరికి మల్లిగాడు నిద్రపోయాడు. సీత ఆరోసారిగా అడిగింది— "అమ్మా, మరే సినిమాలో వాళ్ళు అట్లా వానలో తడిశారే, వాళ్ళకి జబ్బుచెయ్యదూ ?—"

"చేస్తుందమ్మా— కాని, వాళ్ళని తడవద్దని చెప్పడానికు అమ్మ లేదుగా, అందుకని వాళ్ళట్లా తడుస్తారు" అంది రాధమ్మ, మల్లిని మంచంమీద పడుకోబెడుతూ,

కాళ్ళు కడుక్కుని భోజనానికి వచ్చాడు మూర్తి

"—అన్నట్టు, మొదటి తారీఖునుండి వాళ్ళిద్దరికీ ట్యూషన్ను ఏర్పాటు చేస్తున్నా—" అన్నాడు

"వాళ్ళు చదివే క్లాసులకి మహ ట్యూషన్లెందుకండీ—"

"నువ్వు పిళ్ళకు పాఠాలు చెప్పి, బడికి తయారు చేసి, ఆఫీసు—వేళకు నాకు అందించి—" అంటూ చేతిచుక్క కోసం చేయి జాపాడు మూర్తి.

"ఏమీ ఫరవాలేదులెండి! రేపటినుండి ఇంకో పావుశేరు ఎక్కువ పాలు తీసుకుంటున్నా — పిల్లలతోబాటు మీరూ తాగండి—" అంది రాధమ్మ, సీతకు మజ్జిగ పోస్తూ

మూర్తి కళ్ళలోని మనసు ఆమెకంట పడలేదు

"మరి మల్లిగాడో—?" అన్నాడు మూర్తి

"ముందర మీరు కానివ్వండి. వాడిని నిద్ర లేపి అన్నం కలిపి పెడతా" అంది మల్లిగాడి అమ్మ

. ఆ రాత్రి

ఒకవేళప్పుడు ఉలిక్కిపడి లేచాడు మూర్తి

సన్నగా — రాజకీయాలలో నిజాయితీలా— వెలుగుతూంది దీపం. అవతల మంచంమీద పిల్లలిద్దరి ప్రక్కగా పడుకుని ఉంది రాధమ్మ

తెల్లటి చీరతో — మల్లె పూదండలా ఉంది అనుకున్నాడు మూర్తి

హాల్లోకి నడిచాడు . కిటికీలోంచి బయటికి చూశాడు ఆకాశంలోంచి ఎవరో వెండిని కరిగించి పిరబోస్తున్నారు మొరార్జీదేశాయి గుర్తుకొచ్చాడు మంచినీళ్ళు తాగుదామనుకున్నాడు మూర్తి

హాల్లో దీపం వెలిగింది

"నువ్వెందుకు లేచావిప్పుడూ?"

"పగలల్లా అక్కడ పనిచేసొచ్చి రాత్రిళ్ళు మేల్కొంటే ఒళ్ళేమయి పోవాలని—" అడగక్కుండావే మంచినీళ్ళిచ్చింది రాధమ్మ నీళ్ళు తాగి, గదిలోకి నడిచాడు మూర్తి

ఆమె కూచుంది

"ఇందాక ఓ కలొచ్చింది రాధా . రెండు సింహాలు వచ్చాయి — ఎంత పెద్దవనుకున్నావూ! వాటి ఎదుట నేను విల్లుని ఉన్నానన్నమాట చేతిలో కర్రకూడాలేదు హఠాత్తుగా ఒక్కసింహం నా మీదికి ఉరికింది కెవ్వుమని ఉలిక్కిపడ్డాను—!" అన్నాడు మూర్తి

"సింహమంటే పార్వతిదేవి వాహనమండీ! వాహ...ంచిది మీ కల—" అంది రాధమ్మ—

"ఓహో!" అన్నాడు

ఇంకాస్సేపటికి నిద్రలోకి పొయ్యాడు మూర్తి

ఆమెకు తెలుసు— సింహంకాదు, ప్రళయమే వచ్చినా ఆయన భయపడరని

ఆమె తన చేతులార నిద్రపుచ్చితే ముచ్చటగా ఉంటుందని అతడికీ తెలుసు

వాళ్ళ ఇద్దరికీ తెలుసు ఆ సొంపు—

—ఆ ఊళ్ళోనే, ఇంకో ఇంట్లో — ఇందిరలాంటి మనిషి, పడకమీద ఇటు పొర్లి పడుకుంది. ★


మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు :- రూ 3-50

యువతి :- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు రూ 3 50

సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు రూ 3 50

అమ్మకపు రహస్యాలు వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00

ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5 00

ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2 50

పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆం.

మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును. ఎండకు వచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును

వెల రూ. 1-75 అన్నిషాపుల్లో దొరకును.

JANITA PRODUCTS ELURU. A.P.




ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య నగరాల లోను మా ఏజెంట్లు కలరు.

మద్రాసు, బళ్లారి, హాస్పేట బరంపురం, కటక్, ఖర్గపూరు, కలకత్తా, జంషెడ్‌పూరు సిందీ, ధన్‌బాద్, నాగపూరు లోను ... రు.